క్లుప్తంగా

నేడు విద్యుత్‌సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని వినాయక చౌరస్తా నుంచి ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ డిగ్రీ కళాశాల వరకు సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ సాయికృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త ఎల్‌టీ లైన్ వేడయంతో పాటు డీటీఆర్‌ల మార్పు కారణంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వినాయక చౌరస్తా, పాత బస్టాండ్, శృతినగర్, సంతోష్‌నగర్, పెంటాజీనగర్, ఠాగూర్‌రోడ్, గంజ్, ఆర్బీనగర్, సంజీవనగర్, హన్మాన్‌వాడ ఏరియాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. వినియోగదారుల సర్వీసులు కొత్త ఎల్‌టీ లైన్‌కు మార్పు చేసేందుకు కొత్త సర్వీస్ వైరు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. ఆయా ప్రాంతాలలో ఏర్పడే విద్యుత్ సరఫరాకుల విద్యుత్ వినియోగదారుల సహకరించాలని కోరారు.

నూతన కమిటీ ఎన్నిక

బీబీనగర్ : మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షుడు సదానందం గౌడ్ ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఐలయ్య, బాలునాయక్, అప్పిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా శ్రీకాంత్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శులుగా మహేష్, మహిపాల్, రేణుక, కోశాధికారిగా గణేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి, గోపాల్‌రెడ్డి, ప్రభాకర్, లింగారెడ్డి, కొండల్‌గౌడ్ పాల్గొన్నారు.

పని వేళల జీఓను రద్దుచేయాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

భువనగిరి టౌన్ : రోజుకు 10గంటలు పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఇమ్రాన్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా నిర్వహించిన జాయింట్ ప్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రాష్ట్ర ప్రభుత్వం బలపరుస్తుందన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములు, నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.

బీసు సోములుకు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో సీపీఐ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివానం బీసు సోములు వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య జెండా ఆవిష్కరణ చేశారు. బీసు సోములు పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ.ఇమ్రాన్, సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, సీపీఐ మండల నాయకులు పుల్కరం మల్లేష్, మొగుళ్ల శేఖర్‌రెడ్డి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి జంగ నర్సయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు పోచం కన్నయ్య, మోత్కూరు పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, నాయకులు పెండెం వెంకటేశ్వర్లు, బత్తిని శ్రీనివాసులు, పురుగుల రవి, కాంబోజు నాదం, గొడుగు శ్రీను, మల్లె బోయిన బుచ్చయ్య, బీసు సుగుణమ్మ, శోభ, అల్లుడు మల్లేష్, తాడూరు లక్ష్మి నర్సయ్య, అన్నెపు కిష్టయ్య పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం చేయాలి



మాట్లాడుతున్న తీగల మోహన్‌రావు

రామన్నపేట : లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతం చేయాలని లయన్స్ పాస్ట్ మల్టిపుల్ చైర్‌పర్సన్ తీగల మోహన్‌రావు అన్నారు. ఆదివారం రామన్నపేట లయన్స్‌క్లబ్ 20వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. క్లబ్ ఆధ్వర్యంలో శాశ్వత ప్రయోజన కార్యక్రమాల నిర్వహణకు ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. అనంతరం క్లబ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోయ గాలయ్య, ప్రధాన కార్యదర్శిగా పనకంటి భాస్కర్‌రావు, కోశాధికారిగా మహ్మద్ ఉస్మాన్‌ను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో నేతి రఘుపతి,సిరిగిరెడ్డి సంజీవరెడ్డి, గుర్రం ఇంద్రసేనారెడ్డి, మందడి ఉదయ్‌రెడ్డి, వై.అనువర్ధాదేవి తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆశయసాధనకు కృషిచేయాలి

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట : జగ్జీవన్‌రామ్ ఆశయసాధనకు కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్‌మాదిగ, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేశం, నాయకులు గుండ్లపల్లి భరత్‌గౌడ్, బూడిద జానీ, ఆకారపు లక్ష్మీనారాయణ, సుంచు ప్రేమ్, బందారపు బిక్షపతి, గాంధీ, గుండు నర్సింహగౌడ్, పల్లపు బాలయ్య, మిట్ట చందర్ గౌడ్, ఆకుల గణేష్, బరిగే రాంచందర్, మొలుగు నర్సింహ, కోల కృష్ణగౌడ్, బూడిద భాస్కర్, బూడిద వెంకటేష్, శివరాత్రి మహేష్, కొమ్మరాజుల రాజు, బూడిద సింహాద్రి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

భువనగిరి : పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, మాజీకౌన్సిలర్ అజీమొద్దీన్, సుభాష్, నువ్వుల సత్యనారాయణ, సుధాకర్, అఫల్ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం జగ్జీవన్ రామ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ, కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు దర్గాయి హరిప్రసాద్, నాయకులుఎండీ షరీఫ్, పిట్టల బాలరాజు, నాగారం శంకర్, కైరం కొండ వెంకటేష్ ,పోకల యాదగిరి, చల్లగురువుల రఘు బాబు, ఎండి మజహర్, గుర్రాల శ్రీనివాస్, కాకునూరి మహేందర్, ఎండీ సలావుద్దీన్, ఎలిగే సురేందర్, అందే నరేష్, వస్తువుల సాయి తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



భువనగిరి : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలో బాబు జగ్జీవన్‌రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జగ్జీవన్‌రామ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పోతగల్ల దానయ్య, గౌరవ అధ్యక్షుడు పెద్దల యాదయ్య, అధ్యక్షుడు పోతగల్ల సతీష్, మాదిగ మహాజన సంఘం అధ్యక్షుడు నల్ల లక్ష్మణ్, కొమ్ము లక్ష్మణ్, జోగు బాలెందర్, చెరుకు నరేశ్, నవీన్, కొమ్ము సంతోష్ పాల్గొన్నారు.

బీబీనగర్ : మండల కేంద్రంలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులుగౌడ్, మల్లగారి శ్రీనివాస్, సంజీవరావు, శంకర్, నవీన్‌కుమార్, నరసింహ, వెంకటేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో ఎమ్మార్పీఎస్, బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వేర్వేరుగా ఆదివారం జగ్జీవన్‌రామ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కూరెళ్ల శ్రీరాములు, కాంగ్రెస్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మెంట నగేష్, కలిమెల నర్సయ్య, స్వామిరాయుడు, ఎర్రవెల్లి నర్సయ్య, గజ్జెల్లి వినోద్, దుర్గయ్య, మహేష్, రవి, రాంపాక పాపయ్య, కూరెళ్ల రాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మోత్కూరు : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



బీబీనగర్ : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వంద సీట్లు సాధిస్తాం

యాదగిరిగుట్ట : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వంద సీట్లు సాధిస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లాపురం గ్రామానికి చెందిన మంగ సత్యనారాయణకు నియామక పత్రాన్ని అందజేశారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను చేరవేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి , గుండ్లపల్లి భరత్‌గౌడ్, బిక్షపతిగౌడ్, లక్ష్మీపతి, ముక్కెర్ల మల్లేశం , శివరాత్రి ధానయ్య, ఎరుకల హేమేందర్, సీస మనోహర్, బిట్టు హరీష్, నమిలే రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



మంగ సత్యనారాయణకు నియామక పత్రం అందజేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

పురాతన వైద్యంతో ఆరోగ్యానికి మేలు

పురాతన వైద్యంతో ఆరోగ్యానికి మేలు జరుగుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని పద్మశాలి సత్రంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రకృతిలో దొరికే మూలికలు, మొక్కలు ఎన్నో రోగాలకు ఔషధాలుగా పని చేస్తాయన్నారు. అంతకు ముందు పురాతన భారతీయ వైద్య విధానాలు, మూలికలు, విత్తనాలు, మొక్కలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు దొంతియాద్రి మహర్షి, ప్రధాన కార్యదర్శి రామంచి శ్రీనివాస్, పారంపర్య వైద్య మహాసంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.చంద్రశేఖర్‌రాజు, జమాల్‌ఖాన్ తదితరులున్నారు.

మంగ సత్యనారాయణకు సన్మానం

యాదగిరిగుట్ట రూరల్: కాంగ్రెస్ పార్టీ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడిగా ఎన్నికైన మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన మంగ సత్యనారాయణను ఆదివారం ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గోపి శ్రీనివాస్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూషోళ్ల శ్రీనివాస్, జహంగీర్, శ్రీను, కళ్లెం యాదగిరి, కళ్లెం శ్రీను పాల్గొన్నారు.

బోనాల మహోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ పరిధిలోని ఆంథోల్ మైసమ్మ బోనాల మహోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఈ నెల 12 నుంచి 14 వరకు నిర్వహించనున్న ఆంథోల్ మైసమ్మ బోనాల మహోత్సవానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి ప్రత్యేక నిధులు కేటాయించిందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పబ్బు రాజుగౌడ్,మాజీ జెడ్పీటీసీ చిలుకూరు ప్రభాకర్‌రెడ్డి,మాజీ ఎంపీపీ వెల్గ సుజాత, తాడూరి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఆలయ చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి, కార్యనిర్వహణాధికారి మోహన్‌బాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్,మునిసిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ, ,నాయకులు వెల్గ రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులపై చిత్తశుద్ధి లేదు

సంస్థాన్ నారాయణపురం: జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా రైతాంగానికి సాగునీరు అందించేందుకు నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయడంలో గత ప్రభుత్వాల మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. నారాయణపురం,చౌటుప్పల్ మండలాలకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించేందుకు చర్లగూడెం ప్రాజెక్టులో అంతర్భాగంగా రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసచారీ, దోనూరు నర్సిరెడ్డి, సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి దోడ యాదిరెడ్డి ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు



భువనగిరి : సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు



భూదాన్‌పోచంపల్లి : మార్కండేయ స్వామి ఆలయంలో..



సంస్థాన్ నారాయణపురం : మార్కండేశ్వర స్వామి ఆలయంలో సామూహిక వ్రతాలు చేస్తున్న భక్తులు

భువనగిరి : పట్టణంలో పలు ఆలయాల్లో ఆదివారం తొలి ఏకాదశి పూజలు వైభవంగా నిర్వహించారు. స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరీ ఆలయం, సంతోషిమాత ఆలయంలో, ఆజాద్‌రోడ్డులోని శ్రీరామ భక్త భజనమండలి ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో సతీష్, రఘునాథ్, లక్ష్మీనారాయణ, గోపాల్, పూజరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం తొలి ఏకాదశిని పురస్కరించుకుని శ్రీ పాండురంగ భజన మండలి ఆధ్వర్యంలో సామూహిక శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు దంపతులు వ్రతాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయకమిటీ అధ్యక్షుడు సీత సత్యనారాయణ, పాండురంగ భజన మండలి నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గల శ్రీతిరుమల నాథ స్వామి ఆలయంతో పాటు, పెద్ద పర్వతాపూర్‌లో గల సాయిధామం ఆశ్రమంలో ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాజాపేట : మండలవ్యాప్తంగా తొలి ఏకాదశి పూజలను ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. రాజాపేట, చల్లూరు, రఘునాథపురం గ్రామాల్లో నగర సంకీర్తన నిర్వహించారు.



రాజాపేట: నగర సంకీర్తన చేస్తున్న భక్తులు

చౌటుప్పల్ : మండలంలో తొలి ఏకాదశి వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో దేవాలయాలు రద్దీగా మారాయి.

సంస్థాన్ నారాయణపురం: మండల వ్యాప్తంగా తొలి ఏకాదశి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. వావిళ్లపల్లి వేంకటేశ్వరస్వామి దేవాలయం, గుజ్జ గ్రామంలోని చెన్నకేశవ దేవాలయం, సర్వేల్ శ్రీరామలింగేశ్వర దేవాలయం, సంస్థాన్ నారాయణపురం, గుడిమల్కాపురం, పుట్టపాక గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు సూరపల్లి కుచేలు, గుర్రం వెంకటేష్, చెరుపల్లి లక్ష్మయ్య, మిర్యాల రాజరత్నం, నరసింహ, శ్రీనివాస్, మేకని శ్రీనివాస్, కర్నాటి నవీన్, మాకం యాదగిరి, దోర్నాల అంజయ్య, రాములు మేకల రామకష్ణ, సురేపల్లి రాములు,సింగం భాస్కర్, పున్న విజయ్ కుమార్, సురేపల్లి జవహర్ పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె జయప్రదం చేయాలి

వలిగొండ : ఈ నెల 9న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ప్రజా సంఘాల పోరాట వేదిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామి, తుర్కపెల్లి సురేందర్, కందడి సత్తిరెడ్డి, దుబ్బ లింగం, బూడిద మనమ్మ, రాధారపు మల్లేశం, మల్ల బీరప్ప, కొమ్ము స్వామి, పలుసం స్వామి, ఉక్కుర్తి రాములు, నాగరాజు, దొడ్డి భిక్షపతి, తాళ్ల సత్తయ్య, వేముల అమరేందర్ పాల్గొన్నారు.

ఆలేరు: కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టనున్న సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొనాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కనకయ్య, శ్రీనివాస్‌రావు, ఆంజనేయులు, జానమ్మ, ఉదయ పాల్గొన్నారు.

యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా మల్లయ్య

భువనగిరిటౌన్ : జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా వేల్పుల యాద మల్లయ్య యాదవ్‌ను నియమిస్తూ ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు యాద మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతాన్నికి కృషి చేస్తానన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

బీబీనగర్: మండలంలోని మహాదేవ్‌పురం గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించనున్న కృష్ణాష్టమి వేడుకల కర పత్రాలను ఆదివారం ఆలయ నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆలయంలో నిర్వహించనున్న కృష్ణాష్టమి వేడుకలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శివారెడ్డి, మాజీ చైర్మన్ ప్రభాకర్, ధర్మకర్తలు జస్వంత్‌సింగ్, బాల్‌రెడ్డి, పద్మారెడ్డి పలువురు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి

భువనగిరి : పట్టణ కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, పట్టణ కమిటి అధ్యక్షుడు బలరాం, నాయకులు సుర్వి శ్రీనివాస్, ఉమాశంకర్‌రావు, రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, కొల్లోజు సతీష్, శ్రీశైలం, బాలశంకర్, కిషన్, నర్సింగ్ నగేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బీజేపీ మండల, పట్టణ శాఖల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని పాలడుగు గ్రామంలో మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ మోత్కూరు పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, మండల అధ్యక్షుడు గూడె మధుసూదన్ యాదవ్, మాజీ రైల్వే బోర్డు మెంబర్ కొణతం నాగార్జునరెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షురాలు మరాటి విజయలక్ష్మి, కందుకూరు ప్రకాష్, అన్నెపు సత్యనారాయణ, కొణతం శశికళ, తీగల శ్రీధర్ గౌడ్, బీసు మధు, అండెం సుధాకర్‌రెడ్డి, మస్తాన్, శ్రీను నరసింహ, గణేష్, శివప్రసాద్, మిడిదొడ్డి నరసింహ, కందికట్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి : శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

అడ్డగూడూరు : మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు ఆధ్వర్యంలో జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని ఆంజనేయే స్వామి ఆలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యురాలు అరుణ, కో కన్వీనర్ కురాకుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొత్తోజు నవీన్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు తోట సరస్వతి, యాదగిరి, రమేష్ పాల్గొన్నారు.



రామన్నపేటలో..

రామన్నపేట : మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, నాయకులు బెజ్జంకి శివకుమార్, గోపగోని ధర్మరాజు, బట్టె రమేష్, ముగ్గ నర్సింహ, భాషకర్ల నరేందర్‌రెడ్డి, శ్రీను, నోముల శ్రీనివాస్, నల్లబోతు మధు, చినపాక స్వామి, కందుల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక మొహర్రం

సాక్షి నెట్‌వర్క్ : జిల్లా వ్యాప్తంగా మొహర్రం వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య పీర్లను ఊరేగించారు. భక్తులు పీర్లకు దట్టీలు, బెల్లం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. భువనగిరి పట్టణంతో పాటు భూదాన్‌పోచంపల్లి మండలంలో జూలూరులో జరిగిన మొహర్రం వేడుకల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పాల్గొని ప్రార్థనలు చేశారు.



భూదాన్‌పోచంపల్లి : జూలూరులో మొహర్రం ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి



భువనగిరిటౌన్: ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే



భువనగిరి : మన్నెవారిపంపులో పీర్లను ఊరేగిస్తున్న భక్తులు



రామన్నపేటలో..



సంస్థాన్ నారాయణపురంలో..



మోటకొండూర్ : పీర్లను ఊరేగిస్తున్న భక్తులు



భూదాన్‌పోచంపల్లిలో..



ఆత్మకూరు(ఎం)లో..

భువనగిరిలో మాతం ప్రదర్శన



మాతం ప్రదర్శనలో పాల్గొన్న ముస్లింలు

భువనగిరిటౌన్ : భువనగిరి షియా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మొహర్రం సందర్భంగా మాతం ప్రదర్శన నిర్వహించారు. ముహమ్మద్ ప్రవక్త మనువడు ఇమాం హుస్సేన్ బలిదానాన్ని స్మరిస్తూ జంఖాన్నగూడెం లోని హజ్రత్ అబ్బాస్ పీర్ల చావడి నుంచి ఖాజీ మోహిల్లా బీబీ కా ఆలం ఆషూర్ ఖానా వరకు, హైదరాబాద్ చౌరస్తాలోని కార్బలా మైదానం నుంచి దర్గా కమాన్ వద్ద ఉన్న షహజాదే ఖాసీం పీర్ల చావడి వరకు మాతం ప్రదర్శన నిర్వహించారు. మాతం ప్రదర్శనలో షియా ముస్లిం యువత కత్తులతో ఎదను బాదుకుంటూ ఇమామ్ హుస్సేన్ బలిదానాన్ని స్మరిస్తూ రక్తం చిందించారు. అనంతరం షియా ముస్లిం మత పెద్ద ముశ్రఖైస్ అబ్బాస్ ధార్మిక సందేశం ఇచ్చారు.

మీనానగర్‌లో బోనాల పండుగ

భువనగిరి : పట్టణంలోని మీనానగర్‌లో ఆదివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉప్పలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బర్రె జహంగీర్, సుర్వి శ్రీనివాస్, మాయ దశరథ, హీరేకార్ శ్రీను, మహేందర్ గుప్తా, బలరాం, వెంకటేష్, సత్యనారాయణ, నర్సింహా చారి, మధు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు